క్లుప్తంగా

'కూరెళ్ల'కు సన్మానం


కూరెళ్లను సన్మానిస్తున్న ఎంపీపీ జ్యోతి, ఎంపీటీసీలు

రామన్నపేట: పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను సోమవారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాంతో పాటు పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు వేమవరపు సుధీర్‌బాబు, దోమల సతీష్, గాదె పారిజాత, పోచబోయిన మల్లేశం, గంజి బాల మణి, ఈసం ప్రభాకర్‌రెడ్డి, నకిరేకంటి అశోక్, రామచంద్రారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్య దర్శి కంచి రవికుమార్, మండల విద్యాధికా రి శ్రీధర్ కుమారస్వామి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

భువనగిరి క్రైమ్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ జిల్లా అధికారి జి.రవీందర్ అన్నారు. పట్టణంలోని నవభారత్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సోమవారం రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ జి.ఎల్లేశ్, సంతోష్, నరేందర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

తుర్కపల్లి: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. మండలంలోని రుస్తాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడువన్నపు రెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ లావణ్య నారాయణ, మోతీరాం, వెంకటేశం, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, రవీందర్ నాయక్, బానోతు భాస్కర్ నాయక్, ఐలేష్ యాదవ్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములు కాపాడాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలని కోరుతూ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఇక్బాల్, లతీఫ్, పాష, గౌస్, రహీం, కైఫ్, సమీర్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

భువనగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జీఎంపీఎస్-24 నూతన డైరీని సోమవారం గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ఆవిష్కరించి మాట్లాడారు. గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలన్నారు. డీడీ తీసిన ప్రతిఒక్కరికి గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ~హాటూరి బాలరాజు,జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహ, శ్రీశైలం, జహంగీర్,జమదగ్ని పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి సొంత బోరు అప్పగించిన కౌన్సిలర్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 17వ వార్డు పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ తన ఇంట్లోని సొంత బోరును వార్డులో నీటి సరఫరా కోసం మున్సిపాలిటీకి అప్పగించారు. సోమవారం ఆ బోరు మోటారును మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్, ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మోత్కూరు : హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారని కోచ్ డాక్టర్ మాస్టర్ సైదులు, పాఠశాల కరస్పాండెంట్ బి.రవీందర్‌రెడ్డి సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్.సహస్ర కటా విభాగంలో గోల్డ్ మెడల్, సీహెచ్.చరణ్‌తేజ్ గోల్డ్ మెడల్, సీహెచ్.అభిరామ్ గోల్డ్ మెడల్, ఎస్.సాయివిఘ్నేష్ గోల్డ్ మెడల్, డి.చరణ్ గౌడ్ సిల్వర్ మెడల్, సాయి విఘ్నేష్ సిల్వర్ మెడల్, చరణ్ తేజ్ సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు.

రోలర్ స్కేటింగ్‌లో..

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని ఐరిష్ ఐదువ్యాలీ పాఠశాల విద్యార్థులు ఇటీవల చెన్నైలో జరిగిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొని స్వర్ణం, రజత పతకాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రుద్ర లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రతిభను వెలికి తీసేందుకే పోటీలు

రాజాపేట : విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే పోటీలు ఎంతో దోహదం చేస్తాయని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బూర్గు మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఈఎల్‌టీఏ (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్, డ్రామా మండల స్థాయి పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, సట్టు జయంత, కరుణ, కేసర రమేష్, కరుణకుమారి, వరలక్ష్మి, మధు, రాజయ్య పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్‌లే దిక్కు..!

- ముఖ్య విభాగాల్లో అధికారుల కొరత
- అదనపు బాధ్యతలతో కొరవడిన పర్యవేక్షణ
- పాలనాపరంగా ఇబ్బందులు
- సమస్యలు పరిష్కారం కాక ప్రజల అవస్థలు


తహసీల్దార్ లేకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీ

ఆత్మకూరు (ఎం) : ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో అధికారులు ఉన్నప్పుడే పాలన సజావుగా సాగుతుంది. ఆయా విభాగాలను పర్యవేక్షించే అధికారులు లేనప్పుడు ప్రజలకు ఇబ్బందులు తప్పవు. ఇదే పరిస్థితి ఆత్మకూర్(ఎం) మండల పరిధిలో నెలకొంది. పలు శాఖలకు ముఖ్యమైన అధికారులు లేకపోవడంతో పాలన పక్కదారి పడుతోంది. సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

కీలక విభాగాలన్నీ ఖాళీ..

మండలంలో ఎంపీడీఓ, ఎంఈఓ, తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు ఇన్‌చార్జ్‌లుగా ఉన్నారు. ఎంపీడీఓగా ఉన్న యాదగిరి సెలవుల్లో వెళ్లిపోవడంతో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వలిగొండ ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ నిరంజన్‌ను ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమించడంతో 5నెలలగా కొనసాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తహసీల్దార్‌గా వచ్చిన ఆడెపు అండాలు సెలవుల్లో వెళ్లిపోవడంతో గుండాల మండల తహసీల్దార్ జాల కుమారిని ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా నియమించడంతో ప్రస్తుతం 2నెలల నుంచి కొనసాగుతున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఎస్.శిల్ప కొనసాగుతున్నారు. అయితే శిల్ప ఒక కేసుకు సంబంధించి సస్పెండ్ కావడంతో మోటకొండూరు మండల ఏఓ ఎస్.సుజాతను ఏఓగా నియమించారు.

2008నుంచి ఇన్‌చార్జ్‌లే...

మండల విద్యాశాఖకు 2008నుంచి ఇన్‌చార్జ్ ఎంఈఓలే కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న వి.శ్రీధర్ గుండాల మండలం నుంచి ఇన్‌చార్జ్‌గా వచ్చారు. విద్యాశాఖకు పూర్తి స్థాయి అధికారి లేక విద్యా శాఖ పనితీరు మండలంలో అస్తవ్యస్తంగా ఉందనే విమర్శలవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో పూర్తి స్థాయి అధికారులను నియమించాలని పలువురు కోరుతున్నారు.

15రోజుల నుంచి తిరుగుతున్నాను



15రోజుల క్రితం ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఇంత వ రకు ఇవ్వడంలేదు. ప్రతిరోజు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి వెళ్తున్నాను. కార్యాలయంలో ఒకరు ఉంటే మరొకరు ఉండటంలేదు. ఇప్పటికైనా అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలి.

– జహంగీర్, కప్రాయపల్లి

అధికారులను నియమించాలి



మండలంలోని పలు ముఖ్య కార్యాలయాల్లో ప్రధాన శాఖలకు పూర్తి స్థాయి అధికారులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌చార్జ్‌లుగా ఉన్న అధికారులు ఏ కార్యాలయంలో సరైన విధులు నిర్వర్తించలేకపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పూర్తిస్థాయి అధికారులను నియమించాలి.

– పంది రవీందర్, రాయిపల్లి

గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం


పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రామన్నపేట, నిధానపల్లి గ్రామాల్లో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. అదే విధంగా కొత్తగూడెం గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పదవీకాలం ముగుస్తున్న సర్పంచ్‌లు, వార్డుసభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువను వీలైనంత త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, గుత్తా నర్సింహారెడ్డి, చిల్లర కైలాసం, ఎంపీటీసీలు రెహాన్, వనం హర్షిణీచంద్రశేఖర్, మదూరి జ్యోతీరామచందర్‌రావు, గోగు పద్మా సత్తయ్య, ఉపసర్పంచ్ పొడిచేటి కిషన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, మందడి ప్రభాకర్‌రెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ గౌడ్, ఎండీ జమీరొద్దిన్, శోభారాణి పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

మోత్కూరు : ఉమ్మడి నల్లగొండ – ఖమ్మం – వరంగల్ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు కోరారు. సోమవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే నెల 6వ తేదీ వరకు ఓటు నమోదుకు అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ ఆన్‌లైన్‌లో లేదా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను ఇవ్వాలన్నారు. వారి వెంట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, ఉప సర్పంచ్ కొత్తోజు కృష్ణ, గుండా రాములు, చల్ల యాదయ్య, మత్రి పరమేష్, కురుమేటి అనిల్, పోలాస్ సాయికిరణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా


భువనగిరిటౌన్ : కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, గొల్ల రాముడు, నరసింహులు, గొల్ల గౌరమ్మ, రాధమ్మ, బోయ రామేశ్వరమ్మ, లక్ష్మీదేవి, సుంకన్న, రాజమ్మ పాల్గొన్నారు

భువనగిరి రూరల్ : నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెర్ల అంజయ్య డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దయ్యాల నర్సింహ, యాదగిరి, బొల్లెపల్లి కిషన్, లక్ష్మీనర్సయ్య, నాగరాజు, చంద్రయ్య, ఎల్లయ్య, మైలయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మెతుకు అంజయ్య, సావిత్రి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షల ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెల్లెల పెంటయ్య సోమవారం తహసీల్దార్ లాల్ బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, మేడబోయిన శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగయ్య, ఎర్ర రవీందర్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో గంగదేవి సైదులు, సాలయ్య, శ్రీను, బాలరాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యారంగ సమస్యలపై అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు ఈ కార్యక్రమంలో వనం రాజు, లావుడియా రాజు, వేముల నాగరాజు, శివ, రాహుల్, జ్యోతి బసు , ఉదయ్, ఈర్ల కార్తీక్,సాయినాథ్, అఖిల ఉమామహేశ్వరి, శ్రీలత శ్వేత, ఫర్దీన్, నరేందర్ వంశీ భాస్కర్, శంకర్, అజయ్ పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం


అవగాహన సదస్సులో పాల్గొన్న అధికారులు, వైద్యులు

బొమ్మలరామారం : చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌చార్జ్ డాక్టర్ గోవింద్ రాజు అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సోమవారం చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యానికి మేలు జరిగే అంశాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం చిరు ధాన్యాలతో చేసిన వంటలు, వాటి వల్ల కలిగే లాభాలను ఏయిమ్స్ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్, బీబీనగర్ ఏయిమ్స్ డాక్టర్లు విశాఖ జైన్, సబిత, విజయ్, సురేష్, సీహెచ్‌ఓ మురళీధర్ రెడ్డి, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశం


యాదగిరిగుట్ట రూరల్: సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

యాదగిరిగుట్ట రూరల్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశాన్ని సోమవారం ఎంపీపీ చీర శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ చంద్రశేఖర్, సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, వంటేరు సువర్ణ, మొగిలిపాక తిరుమల, ఆరె స్వరూప, కానుగు కవిత, బీమగాని రాములు, నమిలె రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం సర్పంచ్‌ల ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లను పలువురు సన్మానించారు. అదేవిధంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్‌రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్‌రావు, ఎంపీఓ దినకర్, ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటా

భువనగిరి రూరల్ : మత్స్యకారులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘ సభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకార కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శోకం రాజశేఖర్, బీమరి మచ్చేందర్, వేమన కృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం


సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన పట్టణ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్ల పాలనలో రాజ్యాంగ విలువలను దిగజార్చిందన్నారు. ఎండీ.పాషా, దండ అరుణ్‌కుమార్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్, నర్సిరెడ్డి, నర్సింహ, రా మేశ్వరి, వెంకటేశ్, ముత్యాలు, నర్సింహ, ధర్మయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


ఆత్మకూరు (ఎం) : నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని రాఘవాపురం, కూరెళ్లలో నూతన గ్రామ పంచాయతీ భవనం, తుక్కాపురంలో పాఠశాల ప్రహరీని , మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన డైనింగ్ హాల్‌ను ప్రారభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మాపాపయ్య, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, దయ్యాల రాజు, దొండ కమలమ్మ, ఎంపీటీసీ యాస కవిత, ఉప సర్పంచ్‌లు నవ్య, కొమ్ము నరేష్, కాటం నరేష్, పీఆర్ ఏఈ సునీత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని సైదాపురం గ్రామంలో రజక సంఘం భవనాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు గ్రామంలోని వీరభద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీర్ల శంకర్, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేదర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

గుండాల : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్, పలు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకాలకు మూడు రంగులు వేయడంపై అగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే శిలాఫలకాలకు తెల్ల రంగు వేయాలని పంచాయతీరాజ్ ఏఈ దామోదర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కేమిడి అనిత, కొర్న నరేష్, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బీ డీఈ షహనాజ్, డీఈ స్వామి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఆల్డా డైరెక్టర్ దశరథ గుప్తా, అండెం సంజీవరెడ్డి, యాదగిరి గౌడ్, ఐలయ్య, మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ విశాలాక్ష్మి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

మోటకొండూర్: ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని మాటూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ, గౌడ సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పోతిరెడ్డి స్వప్న సైదులాబ్‌రెడ్డి, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్, సొప్పరి నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, యాదగిరిగౌడ్, పచ్చిమట్ల మదార్‌గౌడ్, కొంతం మోహన్‌రెడ్డి, జెన్నె సిద్దులు, భాస్కరుణి రఘునాథరాజు, మహేందర్, వంగాల మల్లేష్‌గౌడ్, నర్సింగ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాజాపేట : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి విష్ణు, కనకరాజు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మండలంలోని పారుపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ కాలె నర్సింహులు, చిల్లింగ్ సెంటర్ మేనేజర్ మధువరం శేఖర్, మహేష్, వీరయ్య, బాలమల్లు, ఉప్పలయ్య, యాకయ్య, భిక్షపతి, చిన్నవీరయ్య, మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత


భువనగిరిటౌన్ : విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే జాఫర్ మిరాజ్

భువనగిరిటౌన్ : పట్టణంలోని ఖాదీం జామియా ఇస్లామియా అరేబియా స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యాకుబ్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్, మజ్లిస్ పార్టీ భువనగిరి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఇఫ్తికార్ ఫాహీం, మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హఫీజ్ వసిం, స్కూల్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, సయ్యద్ జావైద్ ఖాద్రీ, గఫార్ చౌదరి, సాదిక్ అలీ, అమీరుద్దీన్, రహీముద్దీన్, ఫైజుర్ రహమాన్, గౌస్, రఫీయుద్దీన్, షుజావుద్దీన్, సైపుల్లా ఖాద్రీ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండల పరిధిలోని రాయగిరి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సోమవారం సమాజ సేవకులు సోమ సీతారాములు, గడ్డం నర్సింహారెడ్డి సహకారంతో స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అండాలు, ఉపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, విజయ, ఎల్.అనురాధ, కె.బాస్కర్, వేణు, రాణి, గోపాల్ పాల్గొన్నారు.

గ్రామాలకు ప్రత్యేకాధికారుల నియామకం

రాజాపేట : సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుండడంతో గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ జ్ఞానప్రకాష్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 23గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు

చౌటుప్పల్ : మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు సోమవారం కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. మునుగోడు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని ఆయనకు వివరించారు. ఆయనను కలిసినవారిలో టెలికాం అడ్వయిజరీ బోర్డు మెంబర్ రమనగోని శంకర్, దూడల భిక్షం, దాసోజు భిక్షమాచారి, ఎర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కురుమ సంఘం అధ్యక్షుడిగా శంకర్

వలిగొండ : మండల కేంద్రంలో కురుమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ, రామన్నపేట మండలాల కురుమ సంఘం అధ్యక్షుడిగా దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కునపురి శంకర్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మ ల్లేశం, ప్రధాన కార్యదర్శిగా గోరిగే శంకరయ్య, కోశాధికారిగా మల్లేశం, సభ్యులుగా ఎమ్మె భిక్షపతి, బాలేశ్వర్, అంజయ్య, యా దమ్మలను ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా సతీష్

రామన్నపేట : ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి సతీష్‌ను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఈర్లపల్లి మల్లయ్య సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల స్వామి, దేవేందర్, నర్సింహ, తలారి పరమేష్, స్వామి పాల్గొన్నారు.

రచయితల సంఘం జిల్లా కన్వీనర్‌గా గణేష్

రామన్నపేట :మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తలారి గణేష్‌ను తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా అయిలయ్య

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని సోమవారం సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండెగాని అయిలయ్య, సభ్యులుగా దిగోజు శ్రీనువాస చారి, యాస గోవర్ధన్‌రెడ్డి, పరుశరాములు, బూడిద శేఖర్, శేఖర్, రాచమల్ల సత్తయ్య, ఎలిమినేటి ఎలందర్, ఇంజమూరి నర్సింహ, వెంకట్‌రెడ్డి, నర్సయ్య, పైళ్ల ప్రశాంత్, గట్టు శేఖర్ ఎన్నికయ్యా రు. కార్యక్రమంలో జిల్లాల శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జహంగీర్ గౌడ్, చందర్ గౌడ్, లక్ష్మారెడ్డి, దశరథ గౌడ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు : మండల కేంద్రంలో సోమవారం గ్రామీణ సుశ్రుత వైద్యుల సంఘం మండల సమావేశాన్ని నిర్వహించారు. అధ్యక్షుడిగా ధనుంజయ, ప్రధాన కార్యదర్శిగా మందుల పరుశురాములు, కోశాధికారిగా నాయక్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో గౌరవ అధ్యక్షుడు హనుమంతరావు, ఎస్ఎన్ చారి, వామన చారి, నా గన్న పాల్గొన్నారు.

గూడూరు సదాలక్ష్మమ్మకు నివాళి

వలిగొండ : మండలంలోని గోల్లెపెల్లికి చెందిన సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి తల్లి సదాలక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలు ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, చెరుకు శివయ్య, తుమ్మల వెంకట్ రెడ్డి, వెంకులు పాల్గొన్నారు.

మలిపెద్ది రాజిరెడ్డికి..

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మలిపెద్ది రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం రాజిరెడ్డి మృతదేహాన్ని సీఎం పీఆర్ఓ పోరెడ్డి అయోధ్యరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదగిరి గౌ డ్, ఎంపీపీ తాండ్ర అమరావతి, కృష్ణారెడ్డి ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

భువనగిరి క్రైం : భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్‌గా సురేష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కృష్ణ ఎల్బీనగర్ ట్రాఫిక్‌కు బదిలీపై వెళ్లారు.

అడ్డగూడూరులో విషాదం

అడ్డగూడూరు : రైలు ప్రమాదంలో మండలానికి చెందిన యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం చెన్నై లో చోటుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గుంజ శ్రీను కూమారుడు గుంజ చందు (23) చెన్నై లో రైలులో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పంట పొలం పరిశీలన

అడ్డగూడూరు : మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలోని రైతు కదారి రామచంద్రు పంట పొలాన్ని సోమవారం ఏఓ అరుణ కుమారి పరిశీలించారు. మండల కేంద్రంలోని ఓ ఎరువుల దుకాణంలో నకిలీ కలుపు మందు ఇచ్చారని రైతు పలు వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేయడంతో పంట పొలాన్ని సందర్శించినట్లు తెలిపారు. రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే శాంపిల్ తీసుకుని ఎనాలిసిస్ కి పంపుతామని అందులో నాసిరకం అని తేలితే చర్య తీసుకుంటామన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

యాదగిరిగుట్ట : యాదాద్రి కొండపైకి ఆటో నడిపి జీవనం సాగించిన ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరుతూ పలువురు కార్మికులు ఆలయ ఈఓ రామకృష్ణారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడా రు. కార్యక్రమంలో గుండు నర్సింహగౌడ్, సాయిలు, దేవేందర్, మొగులయ్య, పాషా, బాలరాజు, సత్తయ్య, సంతోష్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి ఖాయం

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి ఖాయమని డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఓట్ల కోసమే మహనీయుల విగ్రహాల పేరిట ఎమ్మెల్సీ కవిత కొత్త జపం చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు గోశిక రవీందర్, తడక అమర్, పిల్లలమర్రి యాదగిరి, గుర్రం వెంకటేశం పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.